సంపుటి:68 సంచిక:50 విడిప్రతి రూ.2.00లు Phone: 27354 Regd. No. HNL 18

# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

> **జమీన్‌రైతు**
>
> జమీన్‌రైతు చందాదారులు 96–97 సంవత్సరానికి ఇంకా చందా చెల్లించనివారు వెంటనే చెల్లించి పత్రికా నిర్వహణకు తోడ్పడ కోరుచున్నాము.
>
> – మేనేజరు

# రామోజీ రాజీ పడకున్నా ఎర్రసారా వచ్చేస్తుందా?

ఖజానా ఖాళీ అయిన ప్రుతల్లా ముఖ్య మంత్రికి సారా నిషేధమే జ్ఞాపకానికి వస్తుంది. పంచ తంత్రం కథల్లో కాకి నోట మాంసం ముక్కను కాజేయాలని చూసే నక్క వలె మద్యం సీసాలు కళ్లలో నిలుపుకొని కలవరిస్తుంటా రాయన. తుఫాన్ నష్టం పేరుతో కేంద్రానికి మస్కా కొట్టి కోట్లు కోట్లు తరలించుక వచ్చేయ వచ్చునని కలలు కంటే – దేవగౌడ అది గ్రహించి తెలివిగా ఝరిడీ కొట్టేశాడు. ప్రపంచ బ్యాంకు సైతం ఆయన ఆశలు అడియాసలు చేసేసింది. అన్ని దారులూ మూసుక పోవడంతో ఖజానా ఖాళీ పెనుభూతం వలె భయ పెడుతూంది ప్రభుత్వాన్ని. చేతికి, నోటికి చాలని జీతం రాళ్లపై బ్రతికే సగటు ఉద్యోగి జీవితం వలె వుంది చంద్ర సర్కారు పరిస్థితి.

ఆటు చూస్తే అప్పుల వాళ్ల

> ముఖ్యమంత్రి మనసులో ఎమ్మెల్యేలు కలకలం సృష్టించారు!

ఇటు చూస్తే బిడ్డల ఆకలి... అన్నట్లున్నాడాయన. ఏ దారీ లేదు కాబట్టి మందు దారే మనకు గతి అని తెలుగు ఎమ్మెల్యేలంతా కోరస్ పాట మొదలు పెట్టారు. టిడిఎల్‌పి సమావేశంలో ముక్తకంఠంతో విన్పించారీ గుంపు గళగీతం.

సారా, విస్కీ, బ్రాందీలను హోల్‌సేల్‌గా అమ్మితే రెండు వేల కోట్లు జలజల రాల్తాయి కాబట్టి – రెండో ఆలోచనెందుకు – మద్య నిషేధానికి మంగళం పాడేయమని ఎమ్మెల్యేలంతా కలిసి సలహా ఇచ్చారు. మద్య నిషేధం వుండి వుద్ధరించేదేదీ లేదు – త్రాగే వారికి త్రాగినంత దొరుకుతూనే వుంది – పైగా స్మగ్లర్లు స్వల్పాదాయంతో మాఫియా గ్యాంగుల వలె తయారౌతున్నారు – కల్తీ కల్లు చావులు పెరిగి పోతున్నాయి – తాగుబోతుల క్షేమం

తరువ 7 పేజీలో

# హరికృష్ణ రాజకీయం హరీమన్న ట్లేనా?

తుఫాన్ నిధికి ఇంచు మించు ఒక కోటి రూపాయలు దండి ఇచ్చాడు హరికృష్ణ. రాష్ట్రంలో ఏ రాజకీయ నాయకుడూ ఇంత పెద్ద మొత్తం తన స్వంత పలుకుబడితో సేకరించి ఇవ్వలేదు. జనంలో తన పలుకుబడికి ఇంత కంటె నిదర్శనం ఏమి కావాలన్నది హరి సవాల్; కాని చంద్ర బాబుకు మాత్రం అది తలకెక్కడం లేదు. తుఫాన్ గొడవలు సద్దుమణిగినా – మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం పెట్టడం లేదు ముఖ్యమంత్రి. అసలా ప్రస్తావనే లేనట్లు కాలం గడిపేస్తున్నాడు. హరి ముఖం చూసినప్పుడైనా అది గుర్తుకు రావాలి; కాని రావడం లేదే!

పాపం . హరికృష్ణ ఒత్తి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వచ్చిపోతున్నాడు. ఆయన్నెవరూ పట్టించుకోవడం లేదు. ఎప్పుడు లోపలికి వచ్చి, ఎప్పుడు కారెక్కి తిరిగి వెళ్తున్నాడో తెలియడమే లేదు. చంద్ర బాబు చూసినప్పుడు ఆయనతో మాట్లాడితే ఏమి అంటాడో అని మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖం దాచేయడం స్పష్టంగా కన్పిస్తూ వుంది. మంత్రి వర్గ విస్తరణంటూ జరిపితే హరికి స్థానం కల్పించాల్సి వుంటుంది. కాబట్టి, అది జరప కుండా కాలయాపన చేస్తున్నారన్న అభిప్రాయం అందరిలో వుంది. ఆయన పుణ్యమా అని తమ కడుపు కొడుతున్నారని మంత్రులై పోవాలని కలలు గనే వారంతా

తరువ 7 పేజీలో

# ముసురుపట్టి జిల్లాను ముంచెత్తూంది ముదనష్టపు వాన!

అల్పపీడనం పుట్టలేదు; వాయు గుండం ఏర్పడలేదు; తుఫాన్ హెచ్చరికలు లేవు; రేడియో సూచనలు లేవు – అయినా వాన దంచి కురుస్తున్నది; ధారాపాతంగా వర్షిస్తూంది; కుండలతో క్రుమ్మరించి నట్లే వుంది. 11తేది సాయంత్రం నుంచి జిల్లా అంతా ఒకటే వర్షం. ఈ రోజు (13తేది) ఉదయానికి కూడా సూర్య దర్శనం కాలేదు. నిన్న – మొన్న వారమైతే పగలే చీకట్లు క్రమ్మేశాయి. తడ నుంచి మొదలు పెట్టి కావలి దాకా ఎక్కడ చూసినా నీళ్లే. గూడూరు కవతలి మండలాలలో ముసురు మరీ జాస్తిగా వుంది. వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. స్వర్ణముఖి, కాళంగి నదులైతే గట్లు తెగిపోతాయా అన్పిస్తుంది.

డిసెంబర్‌లో వానలే అరుదైన విషయం మనకి; అది ఇంతటి కుంభవృష్టి ఇటీవలి కాలంలో ఎప్పుడూ చూసి ఎరుగము. అక్టోబరు నుంచి విరుదల లేకుండా – వానలు, వరదలు, తుఫాన్లు ఒకటి వెంట ఒకటిగా వచ్చి పడుతుండడంతో ఇప్పటికే చెరువులు, దొరువులు, కాలువలు, వాగులు ఫుల్‌గా వున్నాయి. సోమశిల, గండిపాళెం వంటి ప్రాజెక్టులలోనే గ్లాసు నీళ్లు పోసినా పొర్లి పొయ్యేంత నిండుగా వున్నాయి నీళ్లు. దానిపై ఈ కుంభవృష్టి పడడం జిల్లా వినాశనానికి తప్ప మేలు కోసం కాదు.

పెన్నకు మళ్లీ వరద వచ్చింది. ఒకే సంవత్సరం మూడు నెలల వ్యవధిలో నాలుగు సార్లు వరదలు రావడం – యాభైఏళ్ల ఇవతలి పెన్న చరిత్రలో ఇదే ప్రథమం కావచ్చు. వచ్చిన నీళ్లు వచ్చినట్లే క్రిందకు వదిలేస్తున్నారు – సోమశిల రిజర్వాయర్ నుంచి.

జిల్లాలో – మరీ ముఖ్యంగా వెంకటగిరి, రాపూరు తాలూకాలలో ఒక్క చెరువు మిగిలేటట్లు లేదు. గత నెల వరకు పడిన గండ్లు పూడ్చి, వేసిన రింగ్ బండ్‌లన్నీ కరిగి పోతున్నాయి. చెరువు కట్టలు వరుసబెట్టి తెగుతున్నాయి.

రోడ్ల పరిస్థితి చెప్పడం అనవసరం. నేషనల్ హైవే డొంక రోడ్డు కంటే హీనంగా తయారై పోయింది. ఎక్కడబడితే అక్కడ వేలాది వాహనాలు నిల్చిపోయి వున్నాయి. మద్రాసు – విజయవాడల మధ్య బండ్లు తిరగడం లేదు. తిరుపతి – నెల్లూరు మధ్య కూడా రాకపోకలు అతి కష్టం మీద జరుగుతున్నాయి. టెలిఫోన్ లైన్లు అసలే అంతంత మాత్రం – ఈ వానకు నెల్లూరులో సగం ఫోన్లకు విరోస్ట్ దొరికింది.

అక్టోబరు వానల కొకసారి నార్లు, నారు వేతలు చిందర వందరైనాయి; ఇప్పుడు మళ్లీ సాగుచేసిన వరి పైరుకు ఆశ వదిలి వేయ వలసి వస్తుంది! మూడు రోజులు నీళ్లలో మునిగితే లేత పైరు చివికి పోతుంది. రైతుకిది పెద్ద నష్టం. మళ్లీ నార్లు పోసుకోవాలంటే అదును తప్పుతుంది – పైగా ఖర్చు. ఎన్నిసార్లని కొంటారు విత్తనాల వడ్లు? ప్రభుత్వం కనికరించి విత్తనాలు సరఫరా చేస్తే తప్ప కోలుకోవడం కష్టం. వేరుసెనగ పైరు – అది సత్తువ అనుకొని దున్ను కోవడానికి తప్ప ఎందుకూ పనికి రాని పరిస్థితి. నాయుడు పేట ప్రాంతంలో రైతులు లబోదిబో మంటున్నారు.

A LION IN THE CEMENT WORLD

సిమెంటు రంగంలో రారాజు

ప్రియా సిమెంట్

ప్రియదర్శిని సిమెంట్ లిమిటెడ్ వారి ఉత్పాదన

# ఇండియన్ బ్యాంక్ కేసుతో ఫ్రంట్ గుండెల్లో దడ!

## వార్తావళి

### గోధుమల దిగుమతి

### 120 శాతం డివిడెండ్

### మద్యం వేటలో పోలీసు కుక్కలు!

### భూతల స్వర్గం బీహారు జైలు

## నేటిభారతం

తిరు. ఎ. సుధాకర రెడ్డి

### అది నిద్రకాదు.. ధ్యానముద్రో!

### ర్యాగింగ్‌పై బ్రహ్మాస్త్రం!

# కొత్త ఇష్యూల ధరల పతనమే చిన్న ఇన్వెస్టర్ నిరాశకు కారణం!

## షేర్‌కాలం


FABULOUS PRICE OFF

on ONIDA COLOUR T.Vs*



- 53 Cms. FST tinted Picture Tube.
- 50+1 AV Programme Selectors
- Cable ready tuner with Hyper Band
- Audio/Video status memory
- Audio output 60 W PMPO
- NTSC playback on PAL TV.

ONIDA MZ 21

* Offer valid for TVE 21, MZ 21, MZNAV only.

M/s. SRIDEVI AGENCIES

Trunk Road, NELLORE. Ph : 24667

# సహకార బ్యాంకులో స్వాహా కార్యమే జాస్తి!

జిల్లా కోఆపరేటివ్ బ్యాంకు నిర్వహణలో కోఆపరేషన్ లోపించి కరప్షన్ కృతి మించు తున్నట్లు ఒకటే అలజడిగా వుంది. అధ్యక్షుడు శ్రీ వేనాటి మునిరెడ్డి గారికి సహకార రంగంలో ఒనమాలు తెలియవు; నేర్చుకోవాలనే ఆలోచన, ఓపిక కూడా లేవు. అందులో చాలా చేటిన అధికారులు అయిన్ను సులభంగా బురిడీ కొట్టి, సొసైటీ లోన్సులోని పర్సంటేజీలు, కమీషన్లు కొట్టేస్తున్నారట. అప్పు కోసం లంచం ఇచ్చే సొసైటీ ప్రెసిడెంట్లు ఆ అప్పును తిరిగి కట్టే ఆలోచన కల్గి వుంటారా? జిఎం గారు మహా ఘటికులట – హస్త లాఘవం మూడో కంటికి తెలియ కుండా జరిగి పోతున్నదని వినికిడి.

ఎప్పుడో పది, పదిహేనేళ్ల క్రితం అప్పులు తీసుకొని, ఎగ్గొట్టి, వడ్డీ కూడా కట్టకుండా నిక్షేపంగా బ్రతుకు తున్న వారికి కొత్త అప్పులిచ్చే వినూత్న పథకం ఒకటి చేపట్టింది బ్యాంకు. అటువంటి వాళ్ల ఇంట్లో అప్పు ఖాతా లేని వాళ్లు ఎవరైనా వుంటే వెతికి పట్టి వారి పేరుతో కొత్త అప్పులిచ్చి, ఆ మొత్తాన్ని బ్యాంకుకు తిరిగి జమకట్టి, పాత బాకీలు దండిగా దండినట్లు రికార్డు వ్రాసుకోవడంలో బిజీగా వున్నారు

> అధ్యక్షుల వారూ –
> నిద్ర మేలుకోండి!

అధికారులు. ఎంత గొప్ప తెలివి వారిది? పదేళ్ల క్రితం నాటి పదివేల అప్పు వడ్డీతో కలిపి ముప్పయ్ వేలు అయి వుంటుంది. అయిన కాడికి దాన్ని రాబట్టు కోవాలి తప్ప, వారి పేరుతో తిరిగి అంతంత కొత్త అప్పు ఇవ్వడం బ్యాంకుకు క్షేమమా? కనీసం వారి నుంచి వడ్డీ కట్టించి, అసలుకు సర్దుబాటు చేస్తే ఒక రకం; రెండింటి బాధ్యతా బ్యాంకే వహించడం అతి తెలివి వ్యవహారం!

సొసైటీలకు అప్పు లివ్వడంలో, అధికార్లను బదలీ చేయించడంలో బ్యాంకు అధ్యక్షుడి విచక్షణ, సొసైటీ అధ్యక్షుల అవసరాల కంటే తెలుగు ఎమ్మెల్యేల దబాయింపులే అధికంగా పని చేస్తున్నాయని ఒక ఆరోపణ. ఎమ్మెల్యేలు చెప్పినే అప్పు లిస్తున్నారట; ఫలానా వారికి వద్దంటే – కోత పెడుతున్నారట. అప్పుల వసూలులో ఎమ్మెల్యేల బంధువులను, స్నేహితులను కట్టమని అడిగి గట్టి పెట్టిన ఉద్యోగులకు వెంటనే బదలీ ఉత్తర్వులు టైప్ అయిపో తున్నాయట.

మునిరెడ్డి గారూ – కొంచెం మెలుకువ వహించండి; లేకుంటే బ్యాంకు భ్రష్టు పట్టిపోతుంది.



నెల్లూరు శ్రీ వేణుగోపాల స్వామి కాలేజీ శరధ్వజ కుషాన్ నిధి నందజేస్తున్న ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి, లెక్చరర్ నారాయణ రెడ్డి; కలెక్టర్ డాక్టర్ డి. సాంబశివరావు.

# సోమశిల నిండా నీళ్లు నిలవాలంటే 127 కోట్లు పంచాలట!

సోమశిల ప్రాజెక్టు పూర్తి సామర్థ్యానికి తగినట్లు 78 టిఎంసిల నీరు నిల్వ చేయాలంటే; కడప జిల్లాలోని 97 గ్రామాలు ఖాళీ చేయాలని తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ జె. సుఖేందర్ రెడ్డి చెప్పారు. 8 తేదీ సోమశిల వచ్చిన కలెక్టర్ విలేకరులతో మాట్లాడారు. ఈ 97 గ్రామాలకు నష్ట పరిహారం చెల్లించ డానికి 127 కోట్లు అవసర మవుతాయని వివరించా రాయన. ప్రభుత్వ ఆదేశాల పైనే సోమశిలలో ఇటీవల నీటి నిల్వ తగ్గించడం జరిగిందని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. కండ్లేరు జలాశయం ముంపు గ్రామస్తులకు ఇళ్లు కట్టిస్తామని తెలియ జేశారాయన. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి. కృష్ణ కూడా కలెక్టర్ వెంట వచ్చారు.

## దేవుడంటే భయంలేని దొంగలు!

చోర వృత్తిని ఎంచుకొన్న వారికి దేవుడైనా, దెయ్యాలైనా భయమే వుండదు. ఉంటే రాపూరు మండలంలోని పెంచల కోన పుణ్యక్షేత్రంలోని ఆదిలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో దొంగతనానికి పాల్పడే వారు కాదు. 8 తేది రాత్రి ఈ ఆలయంలోని అమ్మవారికి చెందిన 8 గ్రాముల బంగారు కుంకుమ బొట్టు, మెడలోని నాలుగు రోల్డ్ గోల్డ్ హారాలను దొంగలు దేవస్థానం తలుపులు పగుల గొట్టి పట్టుకెళ్లారట. హుండీని కూడా పగుల గొట్టేందుకు శత విధాలా ప్రయత్నించినా అమ్మవారు అనుకూలించినట్లు లేదు. సుప్రభాత సేవకు వచ్చిన పూజారి విషయాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేసారు. మహిమ వున్న అమ్మవారి దేవస్థానంలో దొంగ తనానికి పాల్పడిన దొంగలు దొరక కుండా పోతారా?

# పబ్లిక్ బూత్‌ల పుణ్యంతో కావలి ఫోన్ కనెక్షన్ కనాకష్టం!

కావలిలో ఉన్న పబ్లిక్ టెలిఫోన్ బూత్ యజమానులు ఈగలు తోలు కొంటుంటే – మరో 32 బూత్‌లు పెట్టు కొనేందుకు అధికారులు అనుమతిచ్చారు. ఇప్పటికే కావలిలో 31 టెలిఫోన్ బూతు లున్నాయి. ఆర్టీసి బస్టాండు నుంచి జండా వీధి సెంటర్ వరకు మెయిన్ రోడ్డులో ఎక్కడ చూసినా ఇవే కనపడతాయి. కావలిలో వున్న ఎస్టీడి లైన్లు వస్త్ర వ్యాపారుల వల్ల నిత్యం బిజీగా వుంటాయి. రాత్రి 7 గంటలు దాటిన తర్వాత 12 గంటల వరకు కావలికి లైన్లు దొరకడం దుర్లభం. ఈ దశలో మర్లి అదనపు బూతులు మంజూరు చేస్తుండడంతో అసలు కావలికి ఫోన్లు దొరికే పరిస్థితి లేకుండా పోవచ్చు. గత సంవత్సరం కేటాయించిన 31 టెలిఫోను బూత్‌ల్లో టెలికాం శాఖాధికారులు ప్రతి ఒక్కరి నుంచి భారీగా ముడుపులు బొక్కారు. ఈసారి కూడా మరింత రేటు హెచ్చించి కొత్త కేటాయింపుల మంత్రం జపిస్తున్నారు.

## జిల్లావార్తలు

కొత్త బూతుల కేటాయింపు జరిగితే ఒక క్రమ పద్ధతిలో జరగాలి. కాని వీటన్నింటిని జాతీయ రహదారి పైనే కేటాయిస్తున్నారు. జన నివాసం ఎక్కువగా వున్న జనతా పేట, వెంగళ రావు నగర్, రైల్వే స్టేషన్ ప్రాంతాలలో ఒక్క ఎస్టీడి బూత్‌ను కూడా అధికారులు మంజూరు చేయక పోవడం వారికున్న 'ప్రజావసర జ్ఞానాన్ని' చాటు తోంది.

## ఆత్మకూరులో పోస్టల్ ఇ.డి. ఉద్యోగుల సదస్సు

తపాలా శాఖలో ఏళ్ల తరబడి అదనపు సిబ్బందిగా (ఇ.డి.) పనిచేస్తున్న ఉద్యోగుల జిల్లా సదస్సు పెద్ద ఎత్తున 8 తేది ఆత్మకూరులో జరిగింది. ఉద్యోగుల జాతీయ స్థాయి నేతలు సదస్సుకు తరలి వచ్చారు. అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జి. మధుసూదన్ నాయర్ మాట్లాడుతూ వేతన కమీషన్ సిఫార్సులు 18 నెలల లోపు ప్రభుత్వానికి నివేదించాల్సి వున్నా, 3 సంవత్సరాలైనా అతీగతీ లేదని విమర్శించారు. రాష్ట్రంలో 35 వేల

కొరవ 7 పేజీలో

శ్రీశ్రీశ్రీ సయ్యద్ ఖాజా
రహమతుల్లా నాయెబే రసూల్ వారి దర్గా
అనుమ సముద్రంపేట (రహమతాబాద్) నెల్లూరు జిల్లా.

## వేలం ప్రకటన

పై అనుమసముద్రంపేట దర్గాకు సంబంధించిన నగారాఖానా రూమ్ నెం.1 నుండి 4 వరకు రూములను బాడుగకు 1.1.97 నుండి 2సంవత్సరముల వరకు యిచ్చుటకు 21.12.96తేది శనివారం నెల్లూరు సబ్ కోర్టునందు సాయంత్రం 2.00లకు ప్రతి రూము వేరువేరుగా బహిరంగ వేలము వేయబడును. వేలములో పాల్గొను వారు రు.500/- అక్షరములా అయిదు వందల రూపాయలు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొన వలయును. ధరావత్తు చెల్లించని వారికి మరియు దర్గాకు బాకీయున్న వారికి పాటలో ప్రవేశము లేదు. ఇతర వివరములకు దర్గా ట్రస్టీ కార్యాలయములో పని చేయు వేళలలో ఉ.8.00 గం.ల నుండి మ 12.00గం.ల వరకు మరియు మ.3.00గం.ల నుండి రా.7.00ల వరకు తెలిసి కొనవచ్చును. పాటపాడిన వారు 6నెలల బాడుగ వెంటనే అడ్వాన్సుగా చెల్లించ వలెను.

మేనేజింగ్ ట్రస్టీ



## చిత్రసమీక్ష

9వ పేజీ కొనసా

[illegible]

...న్నారు. అతని ఆకస్మికంలో పడిపోయి తన ప్రియుణ్ణి మరవి పోతానేమోనని ఆమె భయపడుతు.

దర్శకుడు అగస్త్యన్ చిత్రాన్ని పరదాల సమ్మేళనంగా రూపొందిచ్చారు. చిత్రం విరామం వరకు రకరకాల చిరు నవ్వువేళలతో హాస్యాన్ని ఒలికింప జేశారు. విరామం తర్వాత చిత్రం కథా గమనాన్ని అందు కుంటుంది. హాస్య సన్నివేశాలనే కాక వాణిజ్య సూత్రాలుగా శృంగార దృశ్యాలకూ చోటు కల్పించారు. రైల్లో దోసపళ్లు అమ్మే కుర్రదాని అంగాంగ ప్రదర్శనలో, జైపూర్‌లో హిందీ అమ్మాయి పదమ్మారాల్లో, విశాఖలో సూర్యాన్ని ప్రేమించిన యువతి ... కదలికల్లో శృంగారం ... సర్దిస్తుంది. సంభాషణా పరంగా ... విషయం, శృంగారం అప్లోరం ... యి. అందుకు శ్రీరామ కృష్ణ అభినందనీయుడు. కెమెరా ప్రకృతి దృశ్యాల అందచందాలతో కనువిందు చేసింది. దేవా నేపథ్య సంగీతం బాగుంది.

దేవయాని, హీరా గొప్పగా నటించారు. అతనిలాగే అజిత్ నటనలో ఒద్దూపొదుగు కనిపించింది. ఢిల్లీ గణేష్ ఫోను దగ్గర కూర్చోని బాగా నవ్వించారు. యువ ప్రేక్షకులను ఆకర్షించే ప్రయత్నం హెచ్చుగా జరిగింది. యువ ప్రేక్షకులంతా హాయిగా పరదాగా చూ ... తగ చిత్రమిది.

## సినిమా

9వ పేజీ కొదవ

### "ఇల్లాలు"

"ఇల్లాలు"కు సరైన నిర్వచన...మిస్తుంది మా చిత్రం," అన్నారు డైరెక్టర్ డాక్టర్ శివప్రసాద్. "ఇల్లాలు" చిత్రంలో రాజీకుమార్, చిన్నా, సుప్రజ, వేలు, కోట శ్రీనివాసరావు, అల్లురామలింగయ్య, వై.విజయ ... సాహిత్యం ... డబ్బింగ్ జానకి, హీరో ... గొంతాయి తార ... సట ... పలు: జనుకపల్లి మోహనరా... ... తం: వందేమాతరం శ్రీనివాస్.



ఏజర్ కాలేజిలో కామర్స్ లెక్చరర్‌గా పనిచేస్తూ రిటైరైన మామిడిపూడి పట్టాభిరామ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న కాలేజి కరస్పాండెంట్ ఆనం వివేకానంద రెడ్డి.

### హ్యాట్రిక్ సాధించిన తొలి తార

1931లో "భక్తప్రహ్లాద" 1932లో "పాదుకా పట్టాభిషేకం", 1932లోనే "శకుంతల" చిత్రాల ద్వారా హ్యాట్రిక్ సాధించిన తొలి తార సురభి కమలాబాయి.

### పరుచూరి బ్రదర్స్ దర్శకత్వంలో "సింగన్న"

"విప్లవ కథానాయకుడు ఆర్.నారాయణ మూర్తి "సింగన్న"గా నటిస్తారు. చాలా కాలం తర్వాత మేము డైరెక్ట్ చేస్తున్న చిత్రమిది," అన్నారు పరుచూరి వెంకటేశ్వరరావు.

### ఎస్పీ కోరిక

కృష్ణారెడ్డి కథకుడు, సంగీత దర్శకుడు, చిత్ర దర్శకుడు కూడా! ఈయనకు చాలా కాలంగా తెర ముందు కనిపించాలనే కోరిక ఉండేది. స్వంత సంస్థ మనీషా ఫిలిమ్స్ ఫిబ్రవరిలో నిర్మించబోయే చిత్రంలో ఈయనే హీరో.



డి. అనిల్‌కుమార్

జననం: 6.3.1969 మరణం: 18.12.1994

# ద్వితీయ వర్థంతి

## డి. అనిల్‌కుమార్

అతి చిన్న వయసులోనే భగవత్సన్నిధికేగి మాకు తీరని లోటు మిగిల్చినావు. నిన్ను మరువలేక నీయొక్క మధురస్మృతులు అనుక్షణం తలచుకొంటూ జీవచ్ఛవాల్లా బ్రతుకులను సాగిస్తున్నాము. నీ ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ

శోకతప్త హృదయాలతో

నీ

కుటుంబ సభ్యులు

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Nayagara Paper Products (India) Limited, Nellore